
మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, వేదికపై సీఎం కేసీఆర్, కేశవరావు, మధుసూదనాచారి, ఎంపీ మన్నె, స్వర్ణసుధాకర్‌రెడ్డి, పీ.చంద్రశేఖర్, ఎర్రశేఖర్, ఇబ్రహీం



- దండులా తరలొచ్చిన గులాబీ శ్రేణులు
- సీఎం కేసీఆర్ రాకతో హోరెత్తిన సభా ప్రాంగణాలు
- ఆటాపాటలతో అలరించిన కళాకారులు
- గులాబీ మయమైన పాలమూరు, కోస్గి, పరిగి పట్టణాలు

పరిగి సభకు భారీగా హాజరైన ప్రజలు



# పాలమూరు జనహోరు


కోస్గిలో ర్యాలీగా వస్తున్న కళాకారులు

అధినేత రాకతో పాలమూరు పులకించింది. గులాబీ బాస్, సీఎం కేసీఆర్‌కు నీరాజనం పలికారు. ప్రజల ఆశీర్వాదం కోసం వచ్చిన జననేతకు బ్రహ్మరథం పట్టారు. జై తెలంగాణ.. జైజై కేసీఆర్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బాలుర కళాశాల మైదానంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ జనహోరును తలపించింది. ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజలు భారీగా తరలిరావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. బీఆర్ఎస్ అభిమానులు, నేతలు, కార్యకర్తలు వేలాదిగా తరలిరావడంతో సభా ప్రాంగణంతోపాటు రోడ్లన్నీ కిటకిటలాడాయి. మధ్యాహ్నం మూడు గంటలకు సమావేశం నిర్వహించినప్పటికీ.. మధ్యాహ్నం 12 గంటల నుంచి జనం రావడం ప్రారంభించారు. దీంతో పాలమూరు పట్టణమంతా జనసంద్రమైంది.

- నెట్‌వర్క్ (నమస్తే తెలంగాణ), నవంబర్ 22




డ్యాన్స్ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్




డ్యాన్స్ చేస్తున్న వృద్ధుడు


హెలికాప్టర్‌ను సెల్‌ఫోన్‌లో బంధిస్తున్న మహిళ



### మహబూబ్‌నగర్ సైడ్‌లైట్స్

- మధ్యాహ్నం 3:27గంటలకు చక్కర్లు కొట్టిన హెలికాప్టర్
- జనం కేరింతలతో హోరెత్తిన సభా ప్రాంగణం
- 3:31 గంటలకు ప్రధాన స్టేడియంలో హెలికాప్టర్ ల్యాండ్
- 3:38 గంటలకు వేదిక మీదకు వచ్చిన సీఎం కేసీఆర్
- 3:45 మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రసంగం
- 3:53 ప్రసంగం ముగింపు
- 3:53 గంటలకు సీఎం కేసీఆర్ ప్రసంగం
- 4:05 గంటలకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించాలని సీఎం కేసీఆర్ అనగానే ఈలలతో హోరెత్తిన సభా ప్రాంగణం
- 4:17 గంటలకు సీఎం కేసీఆర్ ప్రసంగం ముగింపు


కోస్గిలో సభకు హాజరైన ప్రజలు




పాలమూరు సభలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కుటుంబసభ్యుల సందడి




పరిగి ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, వేదికపై కేశవరావు, మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, మధుసూదనాచారి, ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి


కోస్గి ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, వేదికపై కేశవరావు, మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, మధుసూదనాచారి, ఎంపీ మన్నె, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి


పాలమూరు సభలో యువత కేరింతలు